శ్రీ చౌడలింగ శతకము

13142

ఓం

శ్రీ పాండురంగశతకము

ఇయ్యది

నర్సారావుపేటతాలూకా కుంకులకుంట పురవాస్తవ్యులు

రాళ్లబండి యప్పలరాజు గారి తనూభవుండగు

యల్లమందరాజు కవిచేరచియింపబడి

పూసపాటి రంగరాజుకవి గారిచే సరిచూపబడి

కొల్లి వెంకటపతి ద్రవ్యసహాయముచె

లక్ష్మీముద్రాక్షరశాలయందు ముద్రింపబడి

ప్రచురింపబడియె

నర్సారావుపేట

మొదటటికూర్పు 500

1936

కృతిపతి వంశావళి

శా॥ శ్రీరామాత్మ ఘనాబ్జసూర విలసత్క్షీరాబ్ధి సంచార మా
రారి బ్రహ్మ సురేంద్ర కుంభజన నారాద్యాదిస్తుత్యాచార సం
హారాహర్యాద్భుతవార భూరినరసింహాధ్యక్షుఁ దుర్విన్నదా
పారంబైన ముముక్షు మిచ్చును హితంబా కొల్లి వంశేందుఁడా
పేరుంగాంచిన యాపిదెయ్యకుఁ దొరల్వే వేలసాల్లెన్నఁగన్॥

సీ॥ శ్రీరామచంద్రుని సేవానురక్తులు ♦ గోత్రాద్రి విభవులు కొల్లివారు
సత్కవీంద్రుల నెల్లసాకుచుండెడువారు ♦ గోవాడ గోత్రులు కొల్లివారు
తనుతటాకాదిస తతులసల్పినవారు ♦ గుణపయోనిధులు శ్రీకొల్లివారు
ఖులశకలంబులై కులగిరుల్ గదలిన ♦ కల్లలాడనివారు కొల్లివారు
గీ॥ విబుధపండితసజ్జనవినుతసతత ♦ శుభకరానందపరులంచు సూనృతుండు
దర్పకాకారుఁ డుత్తమధర్మపరుఁడు ♦ గల్గె పెద్దప్ప యాఖ్యుండు కల
యుగమున॥

చ॥ స్థిరముగ పెద్దఅప్పయను సుధీవరు నెన్నఁగ లక్ష్మిదేవమన్
పరిణయమందె ప్రేమగను బంధువులంత శుభాసనంగ వా
రిరువురుఁగూడి సువ్రతము లెవ్విధి భక్తిగ నాచరించిరో
గురుమతులైన పుత్రుల యకుంఠితులై గనిరిద్ధరాస్థలిన్।

కం॥ వెంకటరామయ్య కనుజులు ♦ వెంకటకృష్ణయ్య విదెయ వీరలతోడన్
పంకజ నేత్రిలుచల్లమ పొంకముగా శేషమాంబఁ బుట్టిరి వేడ్కన్॥

గీ॥ కుతుకమలరఁగ చల్లమ్మ కొండ్రకుంట ♦ కులుడు వెంకటరామయ్యలలన
యయ్యె వేడుకలరగ శ్రీమత్తిపిరయకును ♦ పత్నియయ్యెను శేషమ్మ
ప్రవిమలముగ॥

కం॥ వారికుమారులలో విస్తారముగా ♦ కీర్తిగాంచి సజ్జన నుతుఁడై
శేదొందెవిదెయ చౌదరి ♦ గాటకిసరిసాటిగుణులు గలరాధాత్రిన్॥

ఉ॥ మారుఁడు రూపమందునను మానుషమందు సుబోధనుండు మేల్
సూరతనందు నర్జునుఁడు సూనృతమందు త్రిశంక సూనుడున్
భూరి కవీంద్రసంతతిని పోషణఁజేయను భోజరాజు యీ
ధారణిలోన కొల్లికుల ధన్యుఁడటంచు విదెయ్య సోదరిన్
ఆరయగాను భూపతులుహార్ణిశముల్ కొనియాడుచుందురా॥

చ॥ మనుజునకొక్క తీరుగను మాకలితుండయి జర్గుటేరికో
జననము జెందుటాదిగను చక్కని భోగము ధాన్యముల్ సిరుల్
తనివినిదీరగాంచె తుద దాఁకను కొల్లికులాబ్ధి చంద్రుఁడౌ
ఘనుఁడు విదెయ్య చౌదరని గాయక సత్కవి సజ్జనాదులున్
వినుతులొనర్ప చంద్ర పృధివీపతులందరు మెచ్చఁగా భళీ॥

క॥ అలమట్టి రామలింగయ లలనామణి సీతమాంబ లకుపుత్రికయా
అలివేలమ్మను సతిగా సలలితముగఁ గొనియె విదియచౌదరిగారున్॥

మ॥ అలివేలమ్మ విదెయ్య సద్గుణముతో యజ్ఞాత్మునిన్ గూర్చియే
ఫలిత [illegible] వ్రతమాచరించిరో సదాధవ్యాత్ముఁడౌ పుత్రుఁడున్
గలిగెన్ మారసమానమూర్తి విలసత్ కామారి సద్భక్తుడున్
లలితానంద సుఖప్రదాయి సుజనోల్లాసుండునై యుద్ధరన్॥

సీ॥ పాలసంద్రములోన భవముఖామరులు మెచ్చ చంద్రుఁడుద్భవమైనసరణిగాను
హరిరమామణికినివల్లారుముద్దుగాప్రద్యుమ్నుఁడుదయించుపగిదిగాను
భావింపగాశచీదేవి యింద్రులకును అలజయంతుఁడు గల్గినట్టుగాను
పరికింపగను యక్షపతి చిత్రరేఖకునలకూబరుండుఁను గలుగురీతి,

గీ॥ వాసిగాంచినశ్రీకొల్లివంశమందు వేడ్కతోఁడవిదెయ్యఅల్వేలమకును
గర్భముక్తాఫలంబనిగల్గెభళిర వేంకటపతి సునాముండువిమలగుణుఁడు॥

చ॥ పటుతరమైన గాడ్పునకు పర్వతశ్రేణియు క్రిందుమీదుగా
నటుయిటుఁ దూగులాడినను యంబుధులెల్లనునింకి వహ్నికిన్

దిటవుగ చైత్యముబ్బినను ధీజనపాత్రుండు సద్గుణుండు వెం
కటపతి పల్కుబొంకడని గణ్యతగాంచెను కమ్మవారిలో॥

సీ॥ తల్లిదండ్రులభక్తిఁ దప్పక నిరతంబు పూజించునట్టిసత్పుణ్యుఁడెవరు
యాఖిలార్థిజనులను నాదరించుచును కల్పభూరుహంబనునట్టిపురుషుఁడెవరు
ప్రతిదినంబును దైవభక్తి నేమారనిసూనృతవాక్యుఁడౌసుమనుఁడెవరు
పండరీ నిలయుడౌ పాండురంగని పేర శతకంబు జెప్పించుసరసుఁడెవరు

గీ॥ అమలగుణుడైన తండ్రికి యంకితముగ ♦ కృతిని రచియింపుమన్న
శ్రీచతురుడెవ్వ ♦ డనఁగ శ్రీకొల్లివంశాబ్ధియబ్జ ♦ వైరిభావభవమూర్తి
వెంకటపతియటండ్రు

సీ॥ పాటింపగనుగొట్టిపాటి సత్పట్టణమందున గుంటుపల్లాన్వయుండు
సత్యవంతుండునుసాహసోల్లాసుండు వెంకయ్యనాముండువిమలగుణుఁడు
మణియనందగును రామమ్మను పెండ్లాడె నాదంపతులకు
దామోదరుండు ♦ తనివిదీరంగ సంతతినిచ్చె పుత్రుల పుత్రిక లందులో
పుణ్యవతియు

గీ॥ పరమగుణవతియైనబడు పద్మనయనజలదనిభ వేణిశుకవాణి చంద్రవదన
సత్కవీశ్వర బుధజన సమితిమాత స్వాధిమగుణులందు తులశమ్మ
సాటిమెవరు॥

గీ॥ క్షీరసాగరపుత్రిని ♦ శేషశాయి ♦ పెండిలిసి యాండువిధ
మున ప్రేమదనర ♦ పరమపతిహితతులశమ్మనరసిపెండ్లి
యాడె వెంకటపతి పండితాళి మెచ్చ॥

గీ॥ పతిని దైవంబటంచును భావమందు ♦ దలఁచి నేత్రోద్భుభర్తకుఁదగినపూజ
సల్పుచుండును సావిత్రిసత్యవంతు ♦ లారయంగను నటియించి
రావింధంబు

క॥ గౌరీ వాక్సతి లక్ష్మీ భూమణులు సుగుణముల పాల్గొనితా
ధారణిలో జన్మించెను గౌరాయాతులశమాంబ యండ్రబుధేంద్రుల్॥

సీ॥ అత్తమామలకును చిత్తము రంజిల్ల♦ హృదయంబునను లేచి ముదమెలర్ప
ప్రాతస్స్నానంబు నుపలరంగా జేయుంచి♦ నీరాడి విధోవతుల్ నేర్పుగాను
నిచ్చియు పిదప నిష్ఠపదార్థముల్♦ కుడువబెట్టిన వెనుక కోరికలర
పట్టెమంచము పక్కబాలీసు తగగడ♦ భక్తిగా జతపర్చి పండుమనుచు

గీ॥ పదములొత్తు మరుడి చకదల కొండ♦ నిద్దురను బుచ్చి తాను వనినిర్వహించు
వనితలెవ్వ రిటుమును మనములలర యఖిల జనములు తులశమ్మ
నందురిలను॥

సీ॥ భర్తతో మొసరాడు పద్మగంధియుగాను♦ పరులసొమ్ములకును బరు
గులిడదు। యిరుగు పొరుగులనున్న యింతులతో నైన♦ కలహ
మాడనియట్టి కలువకంఠి। పెద్దల పిన్నల ప్రియ బంధువుల
గాంచి♦ తగు సపర్యలుం జేసి ధవుని కోంతో। భక్తిమీరంగ సప
ర్య మంచిగ జేసి వర్తించుచుండు నవ్వారితముగ

గీ॥ మనసు నొప్పించ దెంతయు మంచిగాను♦ యనుగుణంబుల తులశమ్మ
యనయమధిక। ప్రేమతో భర్త యనుమతిగా మరిమరి♦ ధరణి చెన్నొం
దె సాధ్వీమతల్లి యనుచు॥

గీ॥ సంతతిని లేక దంపతుల్ చింతనొంది♦ పరహితుండగు యేజండ్ల పాప
యకును॥ తనముతో బుట్టు సుబ్బమ్మ తరుణియయ్యె♦ వారిగర్భంబు
నందున కోరికలర। తనయగాగల్గె నాగరత్నమను తులసి♦ మాంబ
వెంకటపతి గర్భమందు జనన♦ మైనరీతిగం జెంచిరి హార్నిశంబు॥

గీ॥ తిరముగా కొండ్రకుంట శ్రీతిరుపతయ్య సుతుడు కోటయ సద్గుణ
స్తోమమునకు♦ భావములరియు వెంకటపతియు తనను♦ యింటయిల్లిట
ముగనుంచి హితవుగాను॥

గీ॥ నాగరత్నమునిచ్చి భూనాథులెన్న। పరిణయముఁ జేసె మిత్రులుఁ బంధు
వులకు సంతసంబునుజెందిరా సమయమందు। కోటికలరగ కుంకిళ్ళ
కుంటయందు॥

గీ॥ దనరకోటయ నాగరత్నమకు పూర్వ। పుణ్యవశమున బంగారు బొ
మ్మవలెను। గర్గె వెంకటసుబ్బమ్మ గర్భమందు। తానుముత్తవలను
ముద్దుదనరునటుల॥

సీ॥ దనరె కుంకలకుంట దక్షిణభాగంబు యిరుమెళ్ళకును తూర్పుగనుఁ
జెలంగ। బడుకర్లకుంటకు పడమరగా బుచ్చిపాపన్న పాలెము కేపు
మీరవృత్తరముననాల్గుప్రాళ్ళమధ్య♦సము స్తపశువులు గాలికి నెల్లభావముల
జీవనాధారంబుకై విదియాఖ్యుండు ♦ కమనీయమగా తటాకంబునిల్పె
ఆనీరుదాత్రివినమానవుల్ తోషించి ♦ కండచక్కెర పానకంబు తేనె

గీ॥ గల్పిమిగ్రింగినయీతీపిఁ గానరాదు♦ కాశితీర్థంబునకుమించగలదటంచుఁ
బల్కరాగడ్డయెత్తిన ఫలితమే మొ♦ దాతనుత్తముపాట యాదవ్ర్య
మహిమొ ♦ లేకగల్గునె యీఖ్యాతి లోకమందు॥

సీ॥ ముందుదీయబోతుల నెందరో వేసిరి ♦ గానిసన్మృద్ధులు గల్గిజనులఁ
జొడచిమెరుంగదు పొలమునకే తెంచి ♦ వక్కచేలో నైనదొక్కనిండ
తినియెఱుంగదుఁజూచితిట్టరుయెవరైన♦బాలురుస్త్రీలునిర్భయముగాను
దాపుకుఁజని దువ్వితరిమిన పైబడ్డ ♦ తలద్రిప్పిబుస్సని దర్పమించు
కై నజూపించదటంచు పిన్నలుపెద్ద♦ లభినుతింతురు దానియందు వెంక

గీ॥ టేశుఁడే నిల్వకున్నను యిట్టిగుణము ♦ లుండునాయంచు బల్కను
దుర్విజనులు। వాసిగను శుక్రనామ సంవత్సరమున ♦ చైత్రబహుళ
చతుర్దసి సరసులెన్న ♦ అచ్చువోత్రించిరా విదియాఖ్యపేర॥

గీ॥ తనువులెప్పటికిని శాశ్వతంబుగా ♦ దటంచు వెంకటపతియు యోచించి
మదిని ♦ సప్త సంతానములలోన సత్కవిత్వ ♦ మేఘరాస్థలి శాశ్వ
తంబేయుటండ్రు॥

క॥ వరరాళ్ళబాడి సత్కుల శరధికి విధు ♦ డప్లరాజుజగ్గమసుతుడై
బరగిన మందమురాజును ♦ స్థిరముగ బిల్పించికృతిని జేయింతునని॥

క॥ అనినన్ను బిల్వనంపియు ♦ వినుమోకవిపాండురంగవిఠలునికృతి యీ
జనకునకంకితమిచ్చియు ♦ దనరగరచియించుభూమి దానంబిత్తుఁ॥

శ్రీ పాండురంగ శతకము

సీ॥ శ్రీభార్గవీ హృదయచిత్తపద్మపతంగ। అవనీరథాత్మ జాస్త్వ ప్రసంగ
పండితవర్ణిత పతగరాజతురంగ సంతతదీన కృపాంతరంగ
నిరుపమలాలిత్య నిర్మలనీలాంగ భూపాలకుల చిత్రచాపభంగ
మునిబుధానంద ప్రపోషిత సారంగ దీపిత కోటీరధృతవరాంగ

గీ॥ సకలగోపకులాంగనా చలితపాంగ
కలితవళిజిత రయవిహంగాంతరంగ
విదితకొల్లివిడెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిర లేశ పాండురంగ॥ 1

సీ॥ శ్రీకరగౌరిశ పాకారిముఖనుత। విప్రాళిపూజిత విమలచరిత
పండితజనకృత పాపమండనహత। వరమిమ్ము సన్మునివర్గ విహిత
సామజవరద సుజ్ఞానసందీపిత। నళినాప్త కుముదాప్త నయనధరిత
హితభక్తదీన కవీశ్వర పోషిత। ధృతమతివర వసుదేవ జనిత

గీ॥ నిక్కముగ నన్నుబ్రోచుటే నీదుఘనత
పర్వతాగ్రించె నీకెప్డు పరమవసత
విదితకొల్లివిడెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిర లేశ పాండురంగ॥ 4

సీ॥ వర్ణితసద్గుణవైభవ సూత్రామ। నళినవిభేక్షు జనాభిరామ
శూలివాగ్వ గసురసేవితామలసీమ। పూషకులాంబుధి పూర్ణసోమ
కవిజనావళిచిత్రకదనశాత్రవభీమ। గురుబుధవంద్య వైకుంఠధామ
రాజితచారిత్ర రాజరాజలలామ। విప్రజనామోద విజితకామ

గీ॥ విన్నువర్ణింతుఁజూపుము నీదుప్రేమ
సప్తగిరివాస భువనసంస్తవసునామ
విదితకొల్లివిడెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిర లేశ పాండురంగ॥ 3

సీ॥ కనకాద్రిసమధీర కందర్పసమరూప । గానప్రవీణ సత్యానులాప
సన్నుతామరగాత్ర శంకరాకరరోప । రమణీయవేష సూర్యప్రతాప
కారుణ్యసాగర ఖండనశివచాప । సామజవరద యశఃకలాప
ధీజనావనదేవదివ్యమానిక్లేప । పాపసందోహాబ్రి పవనరూప
గీ॥ రత్నమణిమయహార ధర్మాదిదీప
రాజరాజేశ్వరుండవు రామభూప
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 4

సీ॥ శ్రీరమాధవనీదు సేవనిత్యముఁదప్ప । నిఖిలవేల్పులయందునీవెగొప్ప
చక్కఁగానీనామస్మరణ సంపదకుప్ప । ముద్దుగానీగీము పెద్దతిప్ప
గాంగేయవసన నీశృంగారమునురెప్ప । వేయకఁజూతు నేవేఁడుకొప్ప
మంచిగానీనోటి మాటయేరికిఁదిప్ప । జాలరుపండితజాలముప్ప
గీ॥ తిలగరచియుంచితిని కృతిఫలితమొప్ప
ప్రేమచేతను కడతేర్చవేమితప్ప
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విరలేశపాండురంగ॥ 5

సీ॥ ధర్మవర్తనుఁడయ్యు ధారణిసీతాత । యధికసద్యశముచేయలరెగాత
నీచక్రమునుబెట్టి నిఖిలశిల్పులఖ్యాత । అప్రమేయుండగు హరుసమేత
నివధూరత్నము నెరిజీవులకుమాత । సుతుడయ్యెనుతికెక్కెఁజూడధాత
నీకథల్ గానవి నేరచించుటరోత । నిర్జరాధిపుడయ్యేనీకుఁభ్రాత
గీ॥ నమ్మియుంటినేఁగావవు నాదుగీత
వందనంబులు గైకొనవెందుచేత
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశపాండురంగ॥ 6

సీ॥ వామనావతార శ్రీవైకుంఠపురవాస । స్థిరభక్తజనహృది చిద్విలాస
మందరగిరిధీర మానితదరహాస । పొలుపుగాదీప్తి బుధులతోస
రాజీవనయన నిరామయరవిభాస । వాసవార్చితపోష వారదాస
అలివేలుమంగమాంబామణి వుల్లాస । మణిగణహార సద్గుణవిలాస

గీ॥ శ్రీకరంబుగసన్నేలు సింహారోస
దీనపోషణ నస్గని దీర్చుయాస
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 7

సీ॥ వాసవార్చితచిద్విలాసనీసత్వంబు - వర్ణించుటకును నెవ్వరివశంబు
పాపరక్కసులకు భయమునీకోపంబు । కవులపైజూఁపునీకరంబు
హితవగు తేనియకైనదియునీవాక్యంబు । సద్భక్తులకునీవుసమ్మతంబు
తులలేనివిభవంబుగలవాడవనిశంబు। కందర్పునకుఁబోలుసుందరంబు

గీ॥ ఖలులసమయించు నీదుచక్రాయుధంబు
నెమ్మిగనఁజాల రెవరునునీజంబు
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపుర విఠలేశ పాండురంగ॥ 8

సీ॥ క్షీరాబ్ధిశయనరాజీవసన్నిభనేత్ర వనదవానలసుజన వారస్తోత్ర
రాజరాజేశ్వరరంజితామలగాత్ర । వివిధపండితకవివినుతపాత్ర
త్రిభువనాధారగౌరీవంద్యచారిత్ర । సత్యవ్రతాచారస్వర్ణనేత్ర
కఠినశాత్రవగర్వఖండనకరపత్ర । భక్తజానానందభానుగోత్ర

గీ॥ పాకరిపుభోగభ్రోవు రమాకళత్ర
దానజనసంఘ కలుషలతాలవిత్ర
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ॥
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 9

సీ॥ పాలసంద్రమె నీకు పరికింపఁ గాయిల్లు - జలజాక్ష నా పాపములను గిల్లు
గొప్పగా నీకతల్ తప్పక రాజిల్లు విరచితవౌ నాకుహాయుని యిల్లు
సిన్నుఁ దల్వనివారి వున్నత మాపెల్లు పరికింపఁగను పాడుఁబడిన కొల్లు
నీ యన్న ద్రాగెను నేస్తైన రుచికల్లుఁ బడదన్నితివి ముందుబండిఁ గల్లు
గీ॥ శ్రీకరంబగు సిరులివ్వ నీకె చెల్లు-
దనుజవర్గంబు నిర్గ్గని తల్లడిల్లు-
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 10

సీ॥ అల్లరిఁ బడితివి గొల్లచెలులవల్ల - కణగి నేలితివి లోకముల నెల్ల
నీలాబ్రమును గేరు నీ శరీరంబెల్ల చాలప్రబలితి జేజేలవల్ల
సేవించితిని నాదు చిత్తము రంజిల్లఁ బాపవె నాదు పాపముల నెల్ల
నిఖిల బ్రహ్మాండంబు నిండెను నీడొల్ల తరిగితౌ పగతులతలలు డుల్ల
గీ॥ చక్కఁగాఁ బ్రోవు నామది సంతసిల్ల-
దనుజులెరుగరె నీదు వృద్ధాడమెల్ల
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 11

సీ॥ అస్థిరంబని దేహమది దెల్య నేరక మంచిగా నిను స్మరియింపలేక
పాపకార్యంబులఁ బహుపోగు జేసుక పత్నీసుతులయందు భ్రమవదలక
నిర్వికారుండని నిన్ను నెరుంగక - కడతేరు బట్లు దుర్గతిని బడక
శాశ్వితంబైనట్టి స్వర్గంబుఁ బడయక నిర్నిమిత్తంబుగ నీ లైగ్దరిక
గీ॥ పాలబడితిని నేలు భూపాలతిలక-
నేరమెన్నకు నాపైన మారజనక
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ॥
పండరీపురవిరలేశ పాండురంగ॥ 12

సీ॥ సూరిజనహృదయసారసదళమిత్ర। సుందరానన యరవిందనేత్ర
సారససంభవ శంకరాదిస్తోత్ర । నిఖిల లోకాధారనీలగాత్ర
పండరీపురవాస భండనరిపుజైత్ర । తవభక్త పాప లతాలవిత్ర
ఖండన శివచాప ఖరకరసద్గోత్ర । పాకారివందిత భూకళత్ర
గీ॥ రమ్యచారిత్ర దశరథరాజపుత్ర
మనవిచేకొని నన్నేలు కనకనేత్ర ।
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 13

సీ। తవనామమధుర సుధారసంబును । గ్రోలిసంతసించితిభక్తజనులపాలి
దేవుఁడవనుచు నుతించితి వనమాలి । భక్తుడంచును జెందఁబడవుజాలి
వనదశరీరి నీవాఁడి ముల్కొనఁగూలి। నిష్ఠురోక్తులుఁబల్కనిన్నువాలి
బాలుడంచునువచ్చిఁబడిసిగ్గెపెనుగాలి ।తనయుడైనుతి కెక్కెతమ్మిచూలి
గీ॥ పద్యములుఁజెప్పితిని నేనుపనికిమాలి
దయనుఁజూఁడుముమరువకధర్మశాలి
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 14

సీ॥ కలకాలమిట్టుల కష్టముల్బడజాల । మన్నించునన్ను భర్మాభజేల
వైరివర్గాట విపహ్నివిగోపాల । పరిధిత సద్విభుధాళి భావలోల
కరుణాంతరంగ శ్రీ కాకుత్స్థకులసీల । గానధురీణ దాసానుకూల
మానితాచార శ్రీ మంజులవాగ్జాల । వందితాఖిలకృష్ణనందబాల
గీ॥ పండరీపురనిలయ వేదండపాల
సచ్చిదానందదయఁజూపు జాగులేల
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ॥
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 15

సీ॥ వలనొప్పఁగట్టితౌ వారాసిలోరోడ్డు । నెరివాలిబెట్టితు నీకుసాడ్డు
నిఖిలజగంబుల నిర్మించెసిబోడ్డు । తవకుమారుఁడు దేవతలకు హేడ్డు
బాయనునీభక్తిఁజేయక యేహడ్డు । రహినిన్నుఁదల్వవిరసన తెడ్డు
పన్నుగానినుఁదల్వకున్ననరుడొకగొడ్డు । పాపరూపంబులోఁబడితివడ్డు
గీ॥ తిన్నఁగాఁజేర్చుకుంటివి వెన్నజిడ్డు
మ్రింగితివిముందువిమరుఁడేమిచ్చెనుడ్డు
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 16

సీ॥ నిగమార్దసంచారనిఖిలభక్తాధార । నిర్జరానందశ్రీనిర్విచార
కంజాతనేత్రనిన్గాంచితిఁకనులార । బుధజనావనదశరధకుమార
భూపాలపాలనిన్బూజింతు మనసార । కడుశుభంబులనిచ్చిగావవేర
కరిరాజరక్షశ్రీకరభక్తమందార । శ్రీ రమాహృదయరాజీవసూర
గీ॥ మనవిచేకొను రాక్షసమదవిదార
పరమపావన పండరిపురవిహార
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 17

సీ॥ స్మరనవరూప భాసురభక్తమందార । దేవకీతనయ యశోవిహార
వాగ్దేవిశైలజా వర్ణితయాచార । లాలిత్యవంత నీలాభ్రకార
పాపాబ్ధిసందోహ పవనసత్యవిచార । శ్రీరుక్మిణీమణిచిత్తచోర
లోకత్రయంబులరూఢిగామనసార । రక్షించితివిదశరధకుమార
గీ॥ వనజలోచన శత్రుకాననకుఠార
ఆదరింపుముదేవ మీయాజ్ఞమీర
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 18

సీ॥ కరమందునీవుచక్రాయుధంబు । ధరించిబలసినరిపుకోటితలలుద్రుంచి
భావంబునలరసుగ్రీవునిరక్షించి । అలయింద్రజునిప్రాణమపహరించి
వనచరాళినిఁగూర్చివారధిబంధించి । ఘనతలంకాపురికనులగాంచి
కిన్కఁబూనియుదశగ్రీవునివధియించి । చింతనువిడనాడి సంతసించి
గీ॥ సీతతోఁడనయోధ్యకుఁజేరిమించి
కరుణతోఁడను నేలునికనులగాంచి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 19

సీ॥ భవసాగరంబునఁబడియీదనేరక । స్తుతియించినాడ దుర్మతినిగనుక
నిర్భాగ్యుడేదూరునీమహత్తెరుగక । దప్పునుశమనునిఁదాపుజనక
వినుతించితినినాదుమనసునొప్పింపక । పాలించుమయ్యభూపాలతిలక
మనువంశమునబుట్టితనుచుగర్వించక । మోహనాకారనేముద్దుగులుక
గీ॥ శతకమొక్కటివ్రాసితి శ్రమనుఁబడక
మరచిపోకనునన్నేలు మదనజనక
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 20

సీ॥ నిరుకుగా నీయింతి నిలయమే పద్మంబు । కఠినులజంపెనీఘనశరంబు
దశరథక్ష్మాపాలతనయ నీదానంబు । పుడమిదీనులకెల్ల కడుధనంబు
పాలుపుగా నిచతుర్భుజముల సత్వంబు । ఎరుగకనిల్గిరి యరిగణంబు
నీపాదములయందు నిల్పినేచిత్తంబు । దప్పకఁజేతు సత్యవ్రతంబు
గీ॥ నిక్కముగనన్నుబ్రోచుటే నీనిజంబు
అరయనీచర్య లెన్నయత్యద్భుతంబు
విదిత కొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విఠలేశ పాండురంగ॥ 21

సీ॥ భువిమోహనాకారపుండరీకదళాక్ష। దయతోడనాకిమ్ముధర్మభిక్ష
పరిపంథులనుఁజంపబట్టితివటదీక్ష। ఖ్యాతిగాంచిన ధర్మసూతిపక్ష
కురువంశమంతయుఁగూలార్చుటకుకక్షఁ।బూనితివలనాఁడుభువనరక్ష
స్థిరముగాపద్యముల్ జేసియువకలక్ష। కృతినిత్తునీపేరకృపనుమోక్ష

గీ॥ పదవినొసగుము సత్వరకదనదక్ష
అవ్యయానంద శ్రీకరుణాకటాక్ష
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 22

సీ॥ కొమరొప్పపద్యముల్ గూర్చియు।పూదండవలెవేతు వేగనీగళమునిండ
నీకుమారుండెన్న లోకంబులకు। గుండకరుణతోఁజూడుమునీకనులనిండ
దశవేషములచేత దనరినమార్తాండ। వంశప్రతాప సద్వాక్యశౌండ
సిరులిత్తువనినేనుఁజేరితినీయండ। రమణతోనిముఖగరాజకాండ

గీ॥ కమలజాండోదరుడవులోకములునిండఁ
జెప్పచుందురుపండితుల్ దప్పకుండ
విదిత కొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 23

సీ॥ గోవర్ధనోద్ధితకుండలీశయన। కఠినరాక్షసవారగర్వశమన
వర్ణితనిర్జరవారణేంద్రావన। రంజితామలకాయకంజనయన
భానుసంకాశసత్పక్షిరాడ్వాహన।యిందిరాహృదయారవిందసదన
భవముఖామరనుత పాలితమునిజన। పాపసందోహాబ్ధిపవనసుమన

గీ॥ మణిగణాలంకృతాహార మధురవచన
సాంద్రసద్యశ పూర్ణిమచంద్రవదన
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 24

సీ॥ బ్రిస్తుతించితినని వరములివ్వుమునాకు ♦ చెండాడెరిపులనీ చేతిబాకు
గొల్లభామల చీరలెల్ల నెత్తుకమ్రాకు ♦ పైనగూర్చుండుటపనువనికు
నీరజాక్షులముంచె నిప్పుఁజేసినపోకు ♦ యిపుడునన్నేలక యెందుబోకు
ఘనసమమూర్తింత కఠినిమానిగబోకు ♦ లేదువేల్పులకుననీదుఠీకు

గీ॥ దనుజమర్దన నన్నునీదయనుసాకు
నాకుజాతుఁడు కృతినిచ్చె నారనీకు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ॥
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 25

సీ॥ శేషశాయివటంచు భూషించితిని ప్రీతి ♦ గానన్ను నేలినగల్గుఖ్యాతి
కల్పశాఖినిమించె గనుఁగొననీసాతి ♦ మెప్పుగాగోరనిఁ చుప్పనాతి
ధర్మవర్తనుడనిఁదలతురు మునిజాతి ♦ నీపదంబునగల్గెనింగినాతి
పరిపంధిజనులకుఁభయమునీచేహేతి♦ వాహ్వానమ్మినబంటువాయుసూతి

గీ॥ మ్రొక్కిమ్రొక్కియు యింతకుమోసపోతి
యెట్టులనుదూరినను గాని యేలవైతి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 26

సీ॥ కారుణ్యశరధి నిష్కామ బంగరుచేల ♦ సారసనయనదాసానుకూల
సంతతసజ్జన సాధుసజ్జనజాల ♦ గోపాలకృష్ణ సద్గోత్రశీల
దుర్మార్గవైరి సందోహబ్రివాతూల ♦ హరిజితశౌర్య గుణాలవాల
యాహవపుజనాంతర్గత యాభీల ♦ క్షితిగోపికలకు జూపితివిలీల

గీ॥ కోరినీపేర పద్యముల్ కుసుమమాల
గారచించితినన్నేలు గానలోల
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ। 27

సీ॥ తపమువ్రునిత్యంబనిధనముసంపాదించి ♦ దానముశాంతము తాత్యజించి
పెద్దలగురువుల ప్రియము చేనిందించి ♦ ఎలమిబీదలఁగనివెక్కిరించి
తల్లిదండ్రులపైన తప్పులుగావించి ♦ అన్యులధనమెల్ల నపహరించి
దుర్మార్గులనుఁజేరి దుష్కృలుగావించి ♦ చెడుకార్యములయందుచిత్తముంచి
గీ॥ కడకునరకంబునఁబడి కడుకృశించి
సద్గతిఁజెందఁగోరి నిన్ సంస్మరించి
విదిత కొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 28

సీ॥ పరమేశసాంగత్య పరికింపనీమాట ♦ అసదృశంబైనట్టి పసిడిమూట
కన్నతండ్రివటంచుకొన్నదముప్పూట ♦ లోకమందెవ్వరునీకుపూట
నిశ్చలభక్తిచే నీమాటజవదాట ♦ నెరినాకువరమివ్వ నీకులోట
నినధూమణిఁజూడనిల్వదుమొచ్చోట ♦ మునుకొనినీస్తుతేముక్తిబాట
గీ॥ వేడుకలరఁగ నేసత్కవీంద్రునోట
మూవదాలను సతమునీపైనిపాట
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 29

సీ॥ రాజరాజేశ్వర రమణీయతరవేష ♦ శోభనాకార సత్యాభిలాష
భానుసంకాశసత్ఫణిరాజసమభాష ♦ ఇందిరాహృదయారవిందపూష
నారదవిభుధవనాటాదిసంతోష ♦ వందితామర నదవైరిశోష
సంతతానంద యనంతరత్న విభూష ♦ సింధుగంభీర భాసితమనీష
గీ॥ పార్వతీసుతచారిత్రి నిర్విశేష
చిత్రభానుకులోద్భవ సింహరోష
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 30

సీ॥ మనవిఁ జేకొనుమయ్య దినమణిసమతేజ ♦ వరముని సేవితపదసరోజ
సుజనసంరక్షణ సుందరరతిరాజ ♦ కవిబుధసంచయ కల్పభూజ
వనజాయతాక్ష సద్వైభవసురరాజ ♦ స్థిరయశఃకామ లక్ష్మీమనోజ
పరమభక్తిగఁ జేతు మరువక నీపూజ ♦ రంజితసద్ధనరాజరాజ
గీ॥ ధీరనానందవరద మత్తేభరాజ
సుగుణవందిత సంతత సురసమాజ
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 31

సీ॥ కనకాద్రిసమధీర కనుఁగొననీవంటి ♦ వేల్పు లేడనుచు నే వేడుచుంటి
పటుబలసాహస ప్రౌఢికిముక్కంటి ♦ సరిరాడనన్నని సాకుమంటి
కమనీయగాత్ర నీ కారుణ్యరసమంటి ♦ పరమందరే బుధులరయుతొంటి
ధన్యుఁ జేయునీదయకు పాత్రుఁడనంటి ♦ వినుతించి వినుతించి విసుకుచుంటి
గీ॥ మానవాధిప కుత్సితమతినటంటి
వేడ్కనీపాదములుఁబట్టి విడువనంటి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 81

సీ॥ సనకసనందన సంస్తవపదజాల ♦ శోభనాకార భస్మాభచేల
చారణ కిన్నరాశ్చర్య సువాగ్జాల ♦ గానధురీణ బుధానుకూల
సామజరాట్పోష జనకజహృల్లోల ♦ మణిమయహార సమంజసీల
భాస్కరసమధామ భండనరిపుకాల ♦ పతగరాడ్ఘటితవాహనభావఖేల
గీ॥ దేవదేవేశ శ్రీశయశోవిశాల
రహిఁ గొనం గదె గొను పద్యరత్నమాల
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 30

సీ॥ నీదివ్యరూపంబు నేకన్నులనుజూతు ♦ నీపైనపద్యముల్ నేనువ్రాతు
సంసారభ్రమయునిస్సంశయంబుగరోతు ♦ చెలగినీకృపకు నేచేయిజాతు
నీపాదుకలుతలఁ మోపుచక్కఁగమోతు ♦ నాపాపపుంజముల్ నర్కివైతు
దయతోననన్నావవెందాకను నేనైతు ♦ నిన్నుఁదలఁవనివాఁడుదున్న పోతు
గీ॥ నరకమునకంపకోహరి నాకుభీతు
యిందిరానాథ నాతప్పులెందుదాతు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విఠలేశ పాండురంగ॥ 31

సీ॥ కలుపాంధ భాస్కర గనుగొననీథాక ♦ కదిరిరిదనుజులు యాగలేక
బ్రిస్తుతించెద జనపాలకశుశ్లోక ♦ పాలించుటకునీకు బహుపరాక
ఎరిగింపుదేవుఁడుమెవ్వరోనివుగాక ♦ పురుషోత్తముడవీవుపుణ్యలోక
చుట్టంబులానీకుచూడవేల్పులమూక ♦ ఇకరమ్మునన్నేలుఎందుబోక
గీ॥ భండనంబున పగతులు పారిపోక
నిలచెదరెచూడ గనుఁగొంచు నీదుగాక
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 32

సీ॥ వైకుంఠవాసని వాహనం బేపక్కి ♦ యసురులుపడిసిరియనిలొపొక్కి
శబరియంగిలిపల్లుసంతసంబున మెక్కి ♦ కరుణించి నెగడవెఘునతదక్కి
జ ఘురామనామదిభయదాటవినిజిక్కి ♦ కడుదలంచితిగానికరుణఁళక్కి
యనువందగనుపెండ్లియాడెనెగనలక్కి ఖరదూషణాదులుగ్రతనునొక్కి
గీ॥ కదనమున నీతోఁ బోరిరక్తంబుగ్రక్కిఁ
జావరేముందుపగతులుచాలపోక్కి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరిపురవిఠలేశ పాండురంగ॥ 33

సీ॥ పలుమారునిన్ను నేప్రార్థింతుదశవేష ♦ పావననామశుభాభిలాష
సూర్యవంశాకర సూనృతజనతోష ♦ ఇంద్రవందిత శ్రీకరీంద్రపోష
పంతమానముబ్రోవవ్యాళరాడ్వాగ్భష ♦ కమలాలయాచిత్తకమలపూష
ధనదసఖాసఖ నవరత్నభూషణ ♦ పటుఖలజనవ్రాత ప్రాణశోష
గీ॥ ద్వారకావాస యచ్యుత తల్పశేష
బీదవాడను నాలింపు నాదుఘోష
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 37

సీ॥ దానవకులమునుఁ దప్పకహరియింప ♦ లలిగల్గితివి పెద్దలభినుతింప
మట్టిలోఁగల్ప నామలమూత్రములకొంప ♦ నేరనైతినిగఁదాని నుస్మరింప
కడలియిల్లుగనుండగా నీకుముదిసాంప ♦ భక్తులునీకయి పరితపింప
ప్రియబంటుకుంగరంబిచ్చిలంకకుఁబంప ♦ జనినోసంగెనుసీతసంతసింప
గీ॥ త్వరగరావయ్య నాపైన దయనుసింప
విమలమతితోడ నాదుపాపములదృంప
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరిపురవిఠలేశ పాండురంగ॥ 38

సీ॥ కాలయాపనమేల కడతేర్చుభూపాల ♦ పాలించుమయ్యశ్రీభర్మచేల
ఘనవేల్పుఁడనినినుఁగనుఁగొనిమునిజాల ♦ మునుమోక్షమందరెగుణవిశాల
పరమపావనసత్యభామ హృదిల్లోల ♦ నళినాప్తశశినేత్ర నందబాల
తిలకిలపదాల్చితౌతులసిపూసలమాల ♦ నన్నేలుమయ్యభూనాథసీల
గీ॥ పదియునాలుగుయేడులు పర్ణశాల
నుండిజంపితివౌ లేడినొక్కకోల
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 39

సీ॥ సకలజీవులయందుసాక్షిభూతుడ ♦ నీవెయఖిలశాస్త్రంబులయందునీవె
ఆలగాచితివి భూపాలులెన్నగనీవె ♦ సుఖములోనంగు కృష్ణుండవీవే
దనుజులంబరిమార్పతగినదేవుండవీవె ♦ కరిరాజునేలినదొరవునీవె
రహియర్జునునకునురథసారథివినీవె ♦ కురుసంతతకి చీడెపురుగునీవె
గీ॥ భక్తజనులను రక్షింప ప్రభుడవీవె
ధాతకును తండ్రివైన బూధవుడనీవె
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విరలేశ పాండురంగ॥ 40

సీ॥ శరణుశరణనినిన్నుస్మరణజేతుఖరాంత ♦ వివిధబుధాళిసద్విదితశాంత
దుర్భరదుర్గుణకర్బురగణహాంత ♦ భక్తాళిపాలిత భవ్యస్వాంత
గానకానినిన్ను నేగోరితి నాకకాంత ♦ కారుణ్యశరధినిష్కామసుంత
కరుణంజూపుము నైరిగణవారికల్పాంత ♦ నళినాక్ష బాపుము నాదురంత
గీ॥ శ్రీరమాలోల నన్ను రక్షింపుమంత
మోదమలరంగ జేరితి నీదుచెంత
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 41

సీ॥ నిబిడాంధకారార్కనిర్మలగుణధామ ♦ అసమానశౌర్యరాక్షసవిరామ
ప్రస్తుతభార్గవిభామాంచితఃకామ ♦ ఆగమధర సుజనాభిరామ
కామసదృశరూపకమలాప్తసమధామ ♦ పాపభూధరపవిప్రథితనామ
దశముఖవధజగద్బంధుసత్కులసీమ ♦ కదనవైరికదంబహృదయభీమ
గీ॥ పార్వతీనుతచారిత్ర సార్వభౌమ
చక్కగానిన్నువరియించె సత్యభామ
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 42

సీ॥ నీలనీరదగాత్ర నిర్జరమునిసంగ ♦ పాపనిర్జితశివచాపభంగ
భాస్వరశుభధశుభాహావాది ప్రసంగ ♦ సంతతానందసుస్వాంతరంగ
బంగరుమయచేలభవతిమిరపతంగ ♦ కదనశత్రుసమూహామదవిభంగ
వివిధకాననచర విదళితసారంగ ♦ మానిత నారితనయానుషంగ
గీ॥ దేహియని వేడినాడను మోహనాంగ
హితవుగానన్ను నేలుము మతిఁజలంగ
విదిత కొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విఠలేశ పాండురంగ॥ 43

సీ॥ సుందరాకార శ్రీసూనృతజనరక్ష ♦ నందనందనకరుణాకటాక్ష
ఖండితశివచాప పండితజనపక్ష ♦ వందితామర ఖలవైరిదక్ష
దీనార్ధికవులపైఁ బూనకుబల్ కక్ష ♦ తారహారాసర సీరుహాక్ష
నార్యులపోషంతువని బూనితౌదీక్ష ♦ పక్షికిచ్చితివినుపరమమోక్ష
గీ॥ మునుఖలాత్ములఁ జేసితిభూరిసిక్ష
చెడితినీపైన పద్యముల్ జేసి లక్ష
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 44

సీ॥ మణిగణాలంకృత మంజులవాగ్భూష ♦ చతురాననాదిత్యహితమనీష
సురనదీజనక భాసురవరతర వేష ♦ కుటిలమానసదైత్య కులవినాష
శ్రీరుక్మిణీమణీ చిత్తసారసపూష ♦ అమలమౌక్తికమణి హారభూష
కదళినిచేములిఁ-గనిపెట్టె పెనుఘోష ♦ దర్పకారాతి నుతాభిలాష
గీ॥ నయగుణోద్దామ భవహరశయనసేష
సదమలాచార మునిజన హృదయతోష
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 45

సీ॥ సుతుఁడై యుజన్మించె హితవుగా పరమేష్టి ♦ నెరిఁజేసె నా చరాచరుల సృష్టి
సద్భక్తవరులతో సల్పుచునుట గోష్టి ♦ నిర్జరులందు నే నీదు దృష్టి
ఎంచఁగా నీహితుండైత్తైను కదుముష్టి ♦ భక్తులునీదల్వ బడరునష్టి
నినునమ్మనట్టియాజనులకనావృష్టి ♦ దనుజాళికినినీకు తగినయష్టి
గీ॥ దివ్యరూపంబు విడిదాల్చితివిగ ఘృష్టి
వాసిగానిన్ను దలచినవాడె కృష్టి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 46

సీ॥ పరమాత్మనీపైన విరచింతుపద్యాలు ♦ విరివిగాసిరులిచ్చు వేనవేలు
గైరికామహిమగు గప్పితివౌ సేలు ♦ కోరెనిఁ స్త్రీలు పదారు వేలు
లంచమిచ్చిరె భక్తులెంచఁగాను వరాలు ♦ కడతేర లేదెవిఁ గనికు చేలు
పురుషోత్తముఁడవనిఁబొగడితివన్నేలు ♦ నీపదంబునగల్గె సింగిజాలు
గీ॥ నిక్కముగ జంపె పగతుల నీదువాలు
నెమ్మితలపోయ లక్షలు నీగుణాలు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 47

॥ వసుధనీకునుబంట్లు వానరమూకలు ♦ సరికితౌరా రావణాసురునితలలు
తంపగానీసహోదరులుమిక్కిలిబలు ♦ లరయునిన్నె దిరిరియసురపసులు
జలజనాభుండనిఁదలతురు విబుధులు ♦ మోదమిచ్చును గదా నీనుకథలు
భావింపసుధయనఁబడునీదు పల్కులు ♦ నీస్వరూపము చేత నెగడెసిలలు
గీ॥ పరగగోయుము నాకున్న పాపలతలు
నళినలోచన యికదీరు నాదు వెతలు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ॥
పండరీపురవిరలేశ పాండురంగ॥ 48

సీ॥ నీబొడ్డునను గల్గెనిర్మలంబుగ వేధ ♦ వరియించె నినుఁ గనిపరలు రాధ
కౌంతేయునకు మేలుగల్గెనీసద్బోధ ♦ నళినాప్తగోత్ర గుణవిమేధ
నిన్ను మరచినవారికెన్నఁగా బలు బాధ ♦ గోటితో జమ్ము నాకున్న బాధ
పుణ్యనంతుడవంచుఁ బొగడతిన్నపనాథ ♦ ఆగమాధరసుజనావరోధ
గీ॥ అతులితానంద శ్రీహరి జితవిరాధ
క్రమతరభావ రాక్షసగణవిరోధ
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ॥
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 49

సీ॥ కడలిగంభీర శ్రీకందర్పనవరూప ♦ మునిజనమానసామోదదీప
శంకరనుతరిపుజన్యకాండవిలాప ♦ క్షీరాబ్ధిశయనమృగేంద్రకోప
యినశశినయనపావనకరహారరోప ♦ రాజీవనయననిరస్తపాప
బాషాపతిస్తోత్ర భాస్కరకులభూప ♦ దానప్రవీణసత్యానులాప
గీ॥ ప్రథితసద్భక్తపోష సూర్యప్రతాప
తప్పులన్నియు నీతోఁడఁ జెప్పనోప
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 50

సీ॥ ఖరకరసంకాశసాగర శశిగిరిధీర ♦ గజరాజభక్తాది కలుషదూర
భజియింతునిన్ను నేభక్తితో మనసార ♦ విబుధవందితసదాబ్ధికుమార
కలితమానసదశకంఠగర్వవిదార ♦ భూపాలమౌళిబుధోపకార
పరబుధసంచయవర్ణితరాచార ♦ పావనాకారపాపాంధసూర
గీ॥ నమ్మియుంటిని బ్రోవవున్యాయ్యమేర
భూరిమయచేల పండరీపురవిహార
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 51

సీ॥ తమసభాస్కరనీకుతప్పక పదయుగ ♦ ములనుపూజించెద సలలితముగ
కలినుడించమనుమదిఁగానకుంటినిపురగ ♦ పతిశయ్యానమ్మితిపతఁగతురఁగ
దేవుడెవ్వగునీవె భావించిచూడఁగ ♦ అనువందమోక్షముకంపుత్వరంగ
కాలకంఠునియిల్లు ఖండించితివడగ ♦ వరములిచ్చిన నీకువాసితముగ

గీ॥ స్వామినినుదల్తు నావాపసమితిఁదొలుగ
యింతశ్రద్ధయుడంచు నేడెన్న డెరుగ
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరశేశ పాండురంగ॥ 52

సీ॥ యిందిరాదేవిపక్కిష్టమాయిల్లాలు ♦ కోటిరుద్రావితిపీవు గొల్లపాలు
నీవుదేవుడవంచు నెరనమ్మి జేజేలు ♦ కడతేర లేదనక నగరుణనేలు
మెలమియేభక్తులుయిచ్చిరిలంచాలు ♦ మంచిగాదృంచునాసంచితాలు
సిరముగానీయన్న చేపట్టినాగేలు ♦ మహినీను పల్కులు మధురసాలు

గీ॥ అమలరత్నమయంబటతమురిహాలు
నెలత నటుంజంపిజెందితెనిందపాలు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరిపురవిరశేశ పాండురంగ॥ 53

సీ॥ రమణీయమైన పరామ ముకుందవింద ♦ బెట్టినత్రాజత్తువట్టిసింద
కనజాలు నేసినకధలసారము పంద ♦ మురహారదలతు నేమోక్షమంద
మంచిగాలెక్కకుమించినాపులమంద ♦ గాచితివటవింతఘనులుజెంద
చిత్తశుద్ధిగనేనుఁ జేసితియొకవంద ♦ సీసపద్యంబులు గాసిఁజెంద

గీ॥ వేరుసేయక నన్నేలు విశ్వతుంద
భావజాకార నినునమ్మిభవముజెంద
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విరశేశ పాండురంగ॥ 54

సీ॥ నైరిత్రివాతకానన దగ్ధసుచిక్కర ♦ తాపస విబుధ పరోపకార
కణ్వకశ్యప యత్రిగార్గేయ సత్ప్రాచర ♦ భరద్వాజసంస్మృతివిచార
కుమతులాపగతులం గూల్చెనీశరధార ♦ వింగరానికథల్ వీనులార
భోగీంద్రశయనవిరాగదుష్పాలుపార ♦ శ్రీహరినన్ను రక్షింపవేర

గీ॥ నిర్మలాబగు కృతిఁజేతునీదుపేర
శ్రితజనానంద రుక్మిణీచిత్తచోర
విదితకొల్లివిదెయ్య సద్గ్రామదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 55

సీ॥ సర్వోత్కృష్టుడవని స్మరియింపగావచ్చు ♦ గానసీదయ నెన్నగానుతచ్చు
నిను నుతించినవారినే భక్తులనవచ్చు ♦ తిలకింపనీ సేవఫలితమిచ్చు
పార్వతీదేవి నీపదము మిక్కిలి మెచ్చు ♦ కమలాక్షు సన్నెలు ఘనతనచ్చు
కడగినీబంటులంకకు బెట్టుకాల్చెచ్చు ♦ నిఖిలదేవతలలో నీవె హెచ్చు

గీ॥ పన్నగానీకు యీకృతివన్నె తెచ్చు
స్త్రీలుపురుషులు నీసేవఁజేయవచ్చు
విదిత కొల్లివిదెయ్య సద్గ్రామదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 56

సీ॥ సేబడు నైబగిసిబల్ల్వంచిదేవేంద్రున ♦ కుసుదరాజ్యమిచ్చినవనజనయన
సరహరి నైహిరణ్యాక్షునిఁగూల్చిన ♦ పరమాత్ముడనుచును పండితులన
విన్నియుంటినెన్నెలు విబుధజనావన ♦ మరువకంగాచితౌ మానిసవన
ధారుణిశిశుపాలదంతవక్త్రుల ప్రాణమపహరించిన ♦ కృష్ణుడనుచును దిన

గీ॥ దలచితిని యివ్వసిరులుయీతక్షణమున
కఠినమూనంగ ధర్మమా గరుడగమన
విదితకొల్లివిదెయ్య సద్గ్రామదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 57

సీ॥ గాధిజసవనంబుఁగాచినావటముందు ♦ నన్ను రక్షించుట న్యాయ్యమందు
పాలుపొందభక్తులఁబ్రోచినావనివిందు ♦ దానరాధేయనీదయనుగందు
శరణాగతత్రాణబిరుదునీకుపసందు ♦ యోగక్షేమఖుదునీభోగమందు
కందర్పజనకనన్నావవుయేమందు ♦ నేనైనసత్కీర్తినిన్నుఁబొందు
గీ॥ ధరణిలోపలనీదాసదాసులందు
కఠినమూనగయములోకగతినిగందు
విదితకొల్లివిదెయ్య సద్వ్యాదయసంగ
పండరీపురవిరలేశపాండురంగ॥ 58

సీ॥ హరుశరాసనమునుయవలీలగాద్రుంచి సీతనుపెండ్లాడిసిరివహించి
రహిమీరగనుపర్శురామునినొప్పించి ♦ పూర్తిగాదిక్కులకీర్తిగాంచి
వాప్పుగాత్వరగ నయోధ్యకునేతెంచి ♦ జనకాజ్ఞతాసిరాజ్యవహించి
కైకవరంబునుగనిమదిచింతించి ♦ భయదాటవికినేగి బలుచరించి
గీ॥ అట్టి శ్రీరామచంద్రదనన్నాదరించి
కరుణతో మోక్షమిమ్ము నీకనులగాంచి
విదితకొల్లివిదెయ్య సద్వ్యాదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 59

సీ॥ మించిరక్కసులనుద్రుంచెనీచేవాలు ♦ నెరినమూర్ధ్యాపునీకుప్రోలు
దనరనీమిత్రుఁడుదాల్చెనుపులితోలు ♦ భయదాటవినిబత్తిదయనుగ్రాలు
పుడమిజానీకునుఁబోసెనుతలఁబ్రాలు ♦ పన్నగాధిపశాయినన్నువేలు
వాలాయముగనీవుదోలునాపాపాలు ♦ కమలాక్షునిదలవగల్గుశ్రీలు
గీ॥ మోదమొసఁగునుజనులకునీమురూలు
భక్తిమరునమునీదగుబాసవాలు
విదితకొల్లివిదెయ్య సద్వ్యాదయసంగ
పండరీపురవిరలేశపాండురంగ॥ 60

సీ॥ సారసనేత్ర నీసద్భక్తులకుముక్తి ♦ పరిపంథులెరుగునీ బాహుశక్తి
కురురాజెరుంగడు క్రూరమాసీయుక్తి ♦ నిరతంబుమరువనునీసుభక్తి
పరమపావననామ బల్కకుశకినోక్తి ♦ నేరరాదిత్యులు నీదుసూక్తి
శరణాగతత్రాణ బిరుదనిలోకోక్తి ♦ గలమునీకథలెన్న గానరక్తి

గీ॥ త్వరగదాసుల నేలుటే తగినశక్తి
శుభకరంబుగ నీస్తుతె నాకుభుక్తి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 61

సీ॥ సుగ్రీవునకు రాజ్యసుఖమిచ్చితివినాఁడు ♦ నీకీర్తిదిక్కుల నిండెనేడు
నిర్భాగ్యుడైనవారైన నిన్నన్నగాబోఁడు ♦ భక్తునునీపైనపాటఁబాఁడు
తలుపఁగాపులితోలుదాల్చెసంగడి కాఁడుకమలాక్షనీవునర్ణన్కనులఁజూడు
పోకిరినీకతల్ పొందుగావినబోఁడు ♦ నారదుండునుతించినాట్యమాఁడు

గీ॥ తొలుత పూజింతు నీదుపాదుకలజోడు
వుచ్చి వరమివ్వకున్న నీయబ్బతోడు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 62

సీ॥ పొంచితివనినిరసించెను నిజువాలి ♦ స్తుతియింపదేశబంధుండుగూలి
నినుఁజూచిసాల్వ్వొండువినఁజేసెగాగోలి ♦ సాక్కరినీవారుసురనుగ్రోలి
తాటకిదునిమునిపాటిమగటిమజోలినినుఁదూలడెసుయోధనుఁడువ్రాలి
కుట్టడంచునుమెత్తుకొనిఁజచ్చెపెనుగాలి ♦ చెలగినీమాయలోఁజిక్కెశూలి

గీ॥ భూమిలోలేదు నీవంటి పుణ్యశాలి
వన్నగాంచుము వేగమే నన్ను యేలి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 63

సీ॥ నిముఁదాకిమడసిరి నిర్జరాహితకోటి ♦ లోకమందెవ్వరు నీకుపోటి
ధర్మాస్పదంబులైదనరెనీవాగ్ధాటి ♦ నిఖిలజనులకుమాతనీవథాటి
సురవైరిమీఁదనుఁజూపితివౌధాటి ♦ ఎలమిసత్వమునసీకెవరుసాటి
యిమ్మగాశరమువేగమ్మొరొమ్మునినాటి ♦ తమ్ముకఁజావదేమున్నికోటి
గీ॥ పద్యములఁవ్రాతు నీపదభక్తితోటి
తాపసులకెల్ల నీపేరుధనముపేటి
విదితకొల్లివిఠయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 64

సీ॥ సన్నుతించెదనిన్ను సద్గుణౌఖవిరాజ ♦ కరుణించునను కవికల్పభూజ
బలవంతుడవునీవుభాస్కరసమతేజ ♦ రహినేలునను దశరథతనూజ
నీకీర్తిగణుతింతునేనురాజవిరాజ ♦ పాపినిబ్రోవువైభవబిడౌజ
కృష్ణసద్యశజితకృతతారకారాజ ♦ స్మరియింతునిన్ను రాక్షసవిరాజ
గీ॥ జేర్చునీదండ తుదియంఘ్రిజితసరోజ
భక్తరక్షణజేతునీపాదపూజ
విదితకొల్లివిఠయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 65

సీ॥ కౌసల్యగర్భ ముక్తాఫలంబవిపేరు ♦ జేరితి పద్యముల్ జేతునూరు
నీలమేఘముచాయ నిరసించెనీసౌరు ♦ సన్నుతించితినివో స్వామివారు
భక్తితోడుతనునీపాదముల్ పలుమారు ♦ పూజింతురయ్యజేజేలబారు
స్థిరహేమకశ్యపుఁజీల్చెనునీగోరు ♦ నిర్భాగ్యుఁడెవఁడైననిన్నుదూరు
గీ॥ పరికటితంబుగనన్నుఁజేయకుము వేరు
పన్నుగాదైవమెవరు నీకన్న లేరు
విదిత కొల్లివిఠయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 66

సీ॥ పదరజంబునసోకి పాషాణమునునాతి ♦ యయ్యెఁ జెందితివినీవట్టిఖ్యాతి
చెప్పఁజానకివార్త (దప్పకనొకకోతి ♦ మెప్పుగానినుఁగోరిచుప్పనాతి
పరిపంథులకునెల్ల భయమునీచేహేతి ♦ సాధులకును దెల్పు నీదునీతి
యుంతకతినుడవంచుయేనెఱుంగకపోతి ♦ మోద మొసంగుప్రహ్లాదురీతి
గీ॥ యిలనుఁగూలఁడెనినుమించి యింద్రసూతి
తారుమారైరి నీచేత దనుజజాతి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ॥
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 67

సీ॥ కలుషాంధకారభాస్కరనిన్ను వర్ణింతు ♦ భవసారనాదుపాపములద్రుంతు
కరుణాసముద్ర శ్రీకరముగనినుగాంతు ♦ తవిలిమోక్షంబివ్వఁదమరివంతు
సజ్జనాధార నీసాటెవ్వరనియొంతు ♦ నిఖలచరాచరుల్ నీదుసంతు
మందరాద్రిసుధీర యందాకసైరింతు ♦ బెట్టకునాపైన వట్టిరంతు
గీ॥ వెట్కతోడనువరమివ్వ వేతుగంతు
సార్వభౌముఁడవనుచు నేసంతసింతు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 68

సీ॥ నింగిగంగాదేవి నీపాదమునఁబుట్టె ♦ నన్ను రక్షింపకయున్న వట్టె
నీదెబ్బకునునల్గి నెరివాలినినుదిట్టె ♦ భవసమాహితుఁడవై బరగితట్టె
నలుఁడునీకోసమై జలధికట్టగగట్టె ♦ పగతులనీవాలు భంగపెట్టె
వసుధసతాజిత్తు వాదొక్కటినిఁబెట్టె ♦ నేటుగాగొ పెమ్మ రోటగట్టె
గీ॥ ఎలమినీదానవమునకీగెయీవిచెట్టె
తెలుపనీకీర్తి మహిమదిక్కులనుముట్టె
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 69

సీ॥ కరమొప్పనీపాదకమలములేప్రొద్దు ♦ రహినిపూజింతుపరాకువద్దు
దశరథాత్మజనాదుతప్పులుతగదిద్దు ♦ పరగనిఁదల్వనినరుఁడుమొద్దు
కణగినీసంగడికాడెక్కుఎల్లెద్దు ♦ తిలకింపనిఁదల్వఫలముగద్దు
దయమానిపూనితౌదనులపైజిద్దు ♦ కనుఁగొనహరినీదుకథలుముద్దు
గీ॥ గాననీపేరునకుపీరెకథలురద్దు
లోకనాయకనీభక్తి నాకుహద్దు
విదిత కొల్లివిడెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 70

సీ॥ వామ్నావతారనిఁవర్ణింతునొకసారి ♦ దయతోడనన్నేలుదనుజవైరి
నీస్నేహితుండయ్యెనెగడెనుత్రిపురారి ♦ వందనమిదిగోగోవిందశౌరి
భక్తజనంబులుపలుమారునినుఁగోరి ♦ కడతేర లేదనిక్కముగభూరి
చెలువప్పనీచేతసిరిగాంచెజంభారి ♦ కాపాడుమయ్యపరోపకారి
గీ॥ దశరథాత్మజనీపేరుఁదలచెగౌరి
గట్టిగానీదుపదమునబట్టువారి
విదితకొల్లివిడెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశపాండురంగ॥ 71

సీ॥ కరమునీచెలికానికాపురం బేగట్టు ♦ యరివర్గములనునీశరముమట్టు
తరుణియయ్యెనుపాదతాడనంబునచట్టు ♦ భావింపనీదానమిమ్వావిచెట్టు
దేవయవ్వరికినితెలియదునీగుట్టు ♦ ఘనమైనవైకుంఠమునికిపట్టు
బీదవాడనటంచుఁబెట్టకుపైరట్టు ♦ భక్తుండుకడునిన్నుభాధపెట్టు
గీ॥ వాసవార్చితనిన్నెన్నువాడెభట్టు
వరములివకున్నదిట్టెదవట్టుబెట్టు
విదితకొల్లివిడెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 72

సీ॥ రాజితంబౌ పాపరాయుడు నీపక్క ♦ కదమ వేల్పులకు నిక్క - ముగ్రమొక్క
నీనామమధురమే నెరివేతునొకగ్రుక్క ♦ గాననేదల్వనీకథలుఁదక్క
హరినిన్నుఁదల్వనియధమాధముఁడుకుక్క ♦ నిఖిలదేవతలెల్లనీకు లెక్క
కరిరాజునుకరిచేకడు బాధలనునొక్క ♦ గాంచిరక్షించితి ఘనతదక్క

గీ॥ భూరినినునమ్మి యమలోకముననుఁజిక్క
మనుజుఁడెవ్వరైన నినుమర్వ తినునె నక్క
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 73

సీ॥ పరమపావననామ పరుడను నేగాను ♦ వేడినీదాసుల గూడినాను
నీలమేఖముచాయ నిరసించెనీమేను ♦ వరమిచ్చుదాకనిఁక వదలిపోను
పుండరీకదళాక్షబ్రోవుము నీసూను ♦ డనిమనంబుననన్ను ఘనతతోను
కరుణతోడనునన్ను గాంచినిదయతోను ♦ స్థిరముగానను గావుదీక్షతోను

గీ॥ చిత్తశుద్ధిగ నీపూజఁ జేసెదాను
కఠినుడనకను నాపైనకక్షమాను
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 74

సీ॥ ఘనసింహమై హేమకశ్యపుండనువానిఁ ♦ జంపినాడవుగదా చలముతోని
స్మరియింతునీదగుస్మరణయే భూజాని ♦ తరియించెనిఁకదల్చి త్వరగదాని
కడతేరెనీకృపాకరము చేతభవాని ♦ కృతినందునాపైనకృపను బూని
తిలకింపనినునమ్మి గొలచువాడే జ్ఞాని ♦ పరిపంథులెదిరించిపడరేహాని

గీ॥ మేటివేల్పుండవనుచు వాల్మీకమౌని
ప్రేమదమెసగఁగ కృతిఁజేసె పనులుమాని
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 75

సీ॥ సన్నుతించెద నిన్ను సారసదళనేత్ర ♦ మరువకనన్నేలుమాకళత్ర
దర్పకసమకార దానవకులజైత్ర ♦ వర్ణితామరవారస్వర్ణనేత్ర
సూరిజనాధారసుధకరచారిత్ర ♦ తామసగిర్వలతాలపత్ర
శ్రీకంఠవినుతదివాకరసద్గోత్ర ♦ కనకాద్రిసమద్భవనగాత్ర
గీ॥ రమ్యతరవేషదశరథరాజపుత్ర
విభుధపండితసజ్జన వినుతపాత్ర
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 76

సీ॥ పటుబలశౌర్యశ్రీపాలితసూత్రామ ♦ కంటకాంతకసువైకుంఠధామ
సంగరభీమ మాతంగపోషితనీమ ♦ అంబుజహిత సువంశాబ్ధిసోమ
పరమేశశివచాప భంజనగుణధామ ♦ సంతతానంద యనంతనామ
భువనైత్రయాదార రవికోటిసమధామ ♦ శోభనాకార జనాభిరామ
గీ॥ ప్రాపుఁజేరితి నాపైనఁజూపుప్రేమ
వసుమతీశ్వర దుష్టరాక్షసవిరామ
విదిత కొల్లివిదెయ్యసద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 77

సీ॥ శ్రీసత్యభామ మనోసరసిజఖేల ♦ కర్పూరమయ సత్ప్రకాశచేల
దుర్మార్గవైరి సందోహభీకరకాల ♦ భక్తసంరక్షణా సక్తశీల
గంగానదీ తరంగాంచితవాగ్జాల ♦ దీనమానవ సమూహానుకూల
దుర్వృజనోత్సంగతూలోరువాతూల ♦ దిగ్వ్యాపితాచ్ఛకీర్తిసువిశాల
గీ॥ మానితాకార పూజింతు మల్లెపూల
తడవుఁజేసిన నేనింక తాళజాల
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ॥
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 78

సీ॥ కందర్పసమపురఖలదైత్యకులమార ♦ శ్రీరమాహృదయరాజీవసూర
కుండలీశయనసతోఁ ప్రవిదితవిభార ♦ దేవదేవేశయశోవిహార
రణధురంధరుండగుపంక్తిరథునకగ్రకుమార ♦ ఖండలసముభోగకలుషహార
పరగుణాకరరిపువారవన్యకుఠార ♦ మంగళాచారహిమాద్రిధీర
గీ॥ భువనవందితపండరిపురవిహార
సారసేక్షణనన్నేలజాలమేర
విదితకొల్లిపిదెయ్య సద్హృదయసంగ
పండరిపురవిఠలేశ పాండురంగ॥ 79

సీ॥ పున్నమచందురుఁబోలునీవదనంబు ♦ పరమాత్మనీస్తుతి భవహరంబు
మంచిగానీకృపనుంచినాపాపంబు ♦ కడదోలియుటేమంచికనికరంబు
హల్యశాపముబాపెనట్టినీపాదంబు ♦ ఘనపండరీపురికాపురంబు
దశరథాత్మజనాకుదయతోడమోక్షంబుదయసేయుటేనాకుతగుధనంబు
గీ॥ అంబికకు నీదుపేరు కర్ణామృతంబు
ఆశతోఁ జేతు నీసేవ యనుదినంబు
విదితకొల్లిపిదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విఠలేశపాండురంగ॥ 80

సీ॥ నిర్మలంబుగఁబుట్టనీపాదమునగంగ ♦ పాలితామరవారపావనాంగ
శ్రీరమణీమణిచిత్తపద్మపతంగ ♦ దనుజాబ్ధిపవనసత్యప్రసంగ
కాంచనాంబరసన్నుఁగావుపక్షితురంగ ♦ భక్తమానీంద్రాదిభవవిభంగ
రమ్యచారిత్రనిరామయశ్రీరంగ ♦ రఘుకులతిలకధర్మానుషంగ
గీ॥ బ్రిస్తుతించెదనిన్ను నే భాసిలంగ
వేరుసేయగవరమివ్వ వెన్నదొంగ
విదితకొల్లిపిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 81

సీ॥ తత్పదంబులు నేనుతలఁదాల్చెద దేవ ♦ భవములుకడఁద్రోయు వాసుదేవ
భావజాకారనీభజనమోక్షప్రద ♦ అందివ్యసిరులుమహానుభావ
సంసారబాధలు సమయించుటకునీవ ♦ బ్రస్తుతింపఁగ బిరానరావ
యీతరిబ్రోవకున్నతు నీపైదావ ♦ కరిరాజుఁజూడ నాకన్నలావ
గీ॥ పుణ్యవంతుఁడ వైతివి భువినిదేవ
పన్నగానాదు బాములుఁ బాపలేవ
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 82

సీ॥ కైకవరంబున కాననంబునకేగి ♦ విపులరాక్షసులతో వేగివేగి
వాలినిఁజంపితౌవడి బాణమునడాగి ♦ భూతలంబునకునీ తాతత్యాగి
పగరసోదరుఁడునీపదభక్తికినిలోఁగిఁ ♦ జెప్పెమర్మములంక చెడకసాగి
నినునుతించనియెడ్డెమనుజుఁడు కనమూగి ♦ దయనునన్నేలుముతల్పభోగి
గీ॥ ఖరునింజంపెదెనీబాణకడిమితూగి
వనధిభంధన చెసితినేవాగివాగి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 83

సీ॥ తరణాన్వయాబ్ధిసుధాకర మోక్షమ్ము కరుణచేనొసగుముకడుశుభమ్ము
భవనుతనీదుసద్భక్తి భక్తులసొమ్ము ♦ యీకృతినీకీర్తి కెంతొనెమ్ము
ఫలమ్ముకై పూజింతు తలపనీపాదమ్ము ♦ జగతీశనాపాపముగఁజమ్ము
పరమాత్మనీనోటిపల్కు శృంగారమ్ములనియెన్న బడిరిగాయలజనమ్ము
గీ॥ దాశరధిబ్రోవనన్నిటుత్వరగరమ్ము
బ్రస్తుతించిన నీనామ భవహరమ్ము
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 84

సీ॥ భూమిజావరనాతోఁ బూనకుయిట్టుకి కుహల్యశాపవిమోచనాయదీక్ష
యినశశినయన పావనకరిసంరక్ష ♦ దివిజారిహారణ కౌంతేయపక్ష
తలపనిపై పద్యములుఁ జేసెదనులక్ష ♦ సాగరశయనవిశాలవక్ష
భక్తాళినుతిసత్ప్రభావ పక్షిముముక్ష ♦ నన్నేలుమిక కరుణాకటాక్ష

గీ॥ సుందరాకార నాపైనఁ జూపవేక్ష
సారదిని న్నెన్నతరమానసాంద్రదక్ష
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 85

సీ॥ మన్నించుసత్వరమానితసుపిచార ♦ సేవనేజేతువామనావతార
సూనృతకవిబుధసూరిజనాధార ♦ రాజీవనయనకూర్మావతార
బలినిపాతాళానబంధించితివిశూర ♦ దేవాదిదేవకృష్ణావతార
పుగ్రహితాసర్వవిగ్రహసువికార ♦ ధర్మమార్గైకబుద్ధావతార

గీ॥ క్రమతరభావశ్రీశకల్క్యవతార
కేసలానందహృదయరామావతార
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 86

సీ॥ చిత్తజరూపనేఁ జేరితినీప్రాపు ♦ నెరికన్నులకుఁ జూపుసీదురూపు
పరమేశ నేఁ జేయుపాపములనుఁ బాపు ♦ శ్రీపతినుతియింతు రేపుమాపు
కొంకకనీబల్మికొండలైనను లేపు ♦ నిఖిలపగతులఁ జంపెనీదుతూపు
పరగనాతలమీదపాదముల్ తగమోపు ♦ కోర్కెదీరఁగమోతుకొంతసేపు

గీ॥ బట్టుకవితోడయొందుకు యిట్టిరాపు
పంతమూనకమోక్షమిప్పట్టుఁ జూపు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 87

సీ॥ యహిరాజతల్పునన్ నాదరించుమటంచుఁ బ్రస్తుతించితిని మొరాలకించు
పాలలోచనసఖాభవబంధములుద్రుంచు ♦ కంధిగంభీరనన్ గారవించు
అరయనీకొండుక మోహాంబుధిలోముంచు ♦ శ్రీపురుషజాతికిన్ న్యేపుమించు
ఆకొన్నభక్తులనరలేక పాలించు ♦ నీకీర్తి దిక్కులనెరిచరించు
గీ॥ మెచ్చిగమియింప రుక్మిణీయిచ్చగించు
కాళినుతియించు చేసిపేరు మేలటంచు
విదితకొల్లిపదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 88

సీ॥ సత్యంబుగానీకు సాగరంబేయిల్లు ♦ మూఁడులోకములనీ ముద్రచెల్లు
భావింపరుక్మిణీపన్నీరు పైఁజల్లు ♦ రిపులకునీ హేతి రేగుముల్లు
నీముప్రసంగంబు మోదమైరంజిల్లు ♦ దనుజాళినిన్ గనితల్లడిల్లు
నీకతిల విసనట్టినిచుని లేకొల్లుఁ ♦ జడదన్నిశీపిను ంపుబండిగల్లు
గీ॥ పాపఖన్నంబు తెల్యకబహుగిరొల్లు
సీతకైదృంచితివినాఁడుశిఖునియిల్లు
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ
పండరీపురవిరలేశ పాండురంగ॥ 89

సీ॥ యింద్రునకును రాజ్యమిచ్చికొంటివికీర్తి ♦ స్మరించుని న్నెల్లసాంబమూర్తి
అతివనుఁజంపినావనినీకు యపకీర్తి ♦ రహివహించితినీపు రామమూర్తి
నీపైనశతకంబు నేనుఁజేసెద పూర్తి నయమొప్పదీర్చుము నామయార్తి
రక్తుడంచనబోకుభక్తాళివశవర్తి ♦ జలజాక్షురిపుహారచక్రవర్తి
గీ॥ జన్మసాఫల్యముగఁజేయుసరివార్తి
మరువఁజాలనునిన్ను నేమదనమూర్తి
విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ॥
పండరీపురవిరలేశ పాండురంగ॥ 90

| కడతేరెవిను నమ్మికణగి విభీషణ ♦ పతియుంచితివి నీనుపాదస్మరణ
నీసతిఁ జెరఁగొనినీకైన రావణ ♦ యమలవేదాంత విద్యాప్రసన్న
కరినేలితివి నాఁడు శరణాగతత్రాణ ♦ బీదలపైఁ జూపు నీకుకరుణ
నీమాయఁ దెలియదు కామారికిని ♦ భ్రూణలోకకో మేధికానేకభరణ

గీ॥ మించెనీ రూపు నూతనపంచబాణ
యసురులను సంపుజంపితె రౌరజాణ
విదిత కొల్లిపి దెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 91

సీ॥ తిలకింపఎవరికి తెలియదు నీజాడ ♦ ఖండించితివి నాదుకర్మపీడ
నింగినిఁదాకును నేర్పుతో నీ ఘోడ ♦ పరమేశ నినుఁదప్పపరుల వేఁడ
నీకథల్ల్గానివి నేకన్నులనుఁజూడ ♦ నీకీర్తనలుఁదప్ప నేవిఁజూడ
నీకుమారుండెంత లోకంబులకుఁ బ్రోడ ♦ నాదుచిత్తాబ్జంబు నీదు మేఁడ

గీ॥ వరములిచ్చియున న్నెలువన్నెకాఁడ
యిమ్మగా తండ్రివని నిన్ను నమ్మినాఁడ
విదితకొల్లిపి దెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 92

సీ॥ లోకంబులను దాచెనీకన్యగర్భంబు ♦ ననుఁగాంచుయీ దేరునాశపంబు
జలజాక్షుని పూజసల్పు మనసనిశంబు ♦ నయముగాఁ బాపవే నాభయంబు
దరిఁజేరినాను నిర్ధనుడని కోపంబుఁ ♦ బడకనాకివ్వము కడుశుభంబు
వటపత్రశయన నీ వాఃకుక్ష లేయమృతంబు కరమునుంచితివి చక్రాయుధంబు

గీ॥ గట్టిగా బ్రోవు నర్గ్గనికనికరంబు
నమ్మకమునిన్నుఁ జడరెదానవకులంబు
విదితకొల్లిపి దెయ్య సద్హృదయసంగ
పండరీపురవిఠలేశ పాండురంగ॥ 93

సీ॥ పరమాత్మ యనుచును బ్రస్తుతించితి నేడు కరుణించ వేగ నీకనులఁ జూడు
క్షితిపురారాతి నీకిత్తైన చెలికాఁడు ♦ నిర్జరాధిపుఁడు నీకు తోడు
నీసుందరమునకు నెమ్మిక నెవ్వండు ♦ రాఘవ నినుఁదల్వ రాదు కీడు
దేవ శివధర్మముఁద్రుంచితివల నాఁడు ♦ భీకరాటవి యయ్యె నీకు వీడు
గీ॥ తప్పక నుగొల్తు నీకు పాదముల జోడు
వసుధ నీమిత్రు నకుఁగీము వల్లకాడు
విదితకొల్లి విదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విఠలేశ పాండురంగ॥ 94

సీ॥ సేతు కైఁగూర్చితౌ క్షితిని వానరదండు ♦ కృపలేక నీ బాణకుసుపుల చెండు
సిరిఁ జెందెఁజూడఁ నీ చేకపి నాథుండు ♦ రహినీ లైనినుఁ దాకి రావణుండు
నినునుతించని యెడ్డెమనుజుండుగ నతుండు సాధిగా గొల్చు మయుత్సుతుండు
చెలువప్పఁజచ్చెని చేతికబంధుండు ♦ ప్రభవించెనినల్ల పద్మజుండు
గీ॥ కణగి మూర్ఖుండు విని నిన్న గానకుండు
మానుగా పాపపిండుని పైనఁబండు
విదితకొల్లి విదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విఠలేశ పాండురంగ॥ 95

సీ॥ శ్రీరమణీమణి చిత్తపద్మదినేశ ♦ కుటిలమానస శత్రుకులవినాశ
పక్షిరాడ్వాహన బంభరసమకేశ ♦ యాదిత్యలలిత సహస్రకాశ
వందితామరభక్తపాల హృషీకేశ ♦ ఖలజనావళిజీవ కాలపాశ
శ్రీకరంబుగ నన్ను చేపట్టు లోకేశ ♦ పావనమృదుగాత్ర భవవినాశ
గీ॥ ధనము నిమ్మని నిన్నుఁ గోరను మురాశ
త్వరగ నను బ్రోవు శ్రీహరి స్వప్నకాశ
విదితకొల్లి విదెయ్య సద్హృదయసంగ
పండరీపుర విఠలేశ పాండురంగ॥ 96

సీ॥ వర్ణింతునిన్ను నేవారాసిగాంభీర్య ♦ శ్రీకరశుభగాత్రసింహశౌర్య

పఠియించెనీనామపఠననిత్యంబార్య ♦ కఠినశాస్త్రవితతికెదసహుర్య

పలుమారుఁజేతునేభక్తితోఁడసపర్య ♦ రక్షించుమోజగద్రక్షుదార్య

పగరెరుంగరునీదుపటుశరంబులచర్య ♦ నిఖిలసంపదలిచ్చునీకుభార్య

గీ॥ వివిధపండితసత్కవివినుతసూర్య

వానరాధిపవినుతరామానుజార్య

విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ

పండరీపురవిఠలేశ పాండురంగ॥ 97

సీ॥ ఏడుకొండలపైనఎక్కియుఁగూర్చున్నసుఖమునుకొంటివాసుప్రసన్న

అనువందనాస్త్రమాలకించకయున్న ♦ సంపిమీఁరగిసియశంబుసున్న

పరమార్థులెవ్వరుపరికింపనికన్న ♦ ఎవ్వరునుతియింతుకింతికన్న

పలుమారునీనామ పఠనఁజేయకయున్న ♦ ఎముగాధచేసరుడేచ్చునన్న

గీ॥ రామయననట్టివారలగీమునున్న

ఎలమినిన్నునమ్మి పరమందెయ్యగున్న

విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ॥

పండరీపురవిఠలేశ పాండురంగ॥ 98

సీ॥ కాననసంచయఖలదైత్యకులమార ♦ శ్రీలక్ష్మిహృదయరాజీవసూర

కుండలీశయనసత్కవిదతతిభార ♦ దేవదేవేశయశోవిహార

రణధీరుడగుపంక్తిరథునకగ్రకుమార ♦ ఖండలసముభోగకలుషహా

వరగుణాకరశత్రువారవన్యకుఠార ♦ మంగళాచారహిమాద్రిధీర

గీ॥ సన్మునీవంద్యవేంకటాచలవిహారి

సారసేక్షణనన్నేలజాలమేర

విదితకొల్లివిదెయ్య సద్హృదయసంగ

పండరీపురవిఠలేశపాండురంగ॥ 99

సీ॥ సర్వేశ సతతంబుపర్వతంబేయిల్లు ♦ మూఁడులోకములనీముద్రజెల్లు
భావింపయలివేలుపన్నిరుపైఁజల్లు ♦ పగరకునీబాకుబలుసుముల్లు
నీదుప్రసంగంబుమోదమ్మైరంజిల్లు ♦ దనుజాళినీవన్నతల్లడిల్లు
నీకథల్ వినవట్టినీచునిల్లేకొల్లు ♦ వింతగానీపనుల్ సంతసిల్లు
గీ॥ పాపకర్ముఁడుతెల్యకబహుగరొల్లు
సీతకైదృంచితివినాఁడుశివునియిల్లు
విదితకొల్లివిదెయ్యా సద్హృదయసంగ
పండరీపురవిఠలేశపాండురంగ॥ 100

సీ॥ కొమరొప్పకుంకులకుంటనివాసుండ ♦ వర్ణితరాడ్భట్టువంశజుండ
పరికింపగనురాళ్ళబండిసద్గోత్రుండ ♦ నరయనప్పలరాజుయాత్మజుండ
రహిపూసపాటిశ్రీరంగరాట్‌శిష్యుండ ♦ ఆరయమందరాజాభిధుండ
రంగరాట్ కోటమరాజులకనుజుండ ♦ పరమభక్తులగొల్చుపావనుండ
గీ॥ వెంకటేశుండనినుమదివేడిపూలదండ గాగూర్చిపద్యముల్ దప్పకుండ
సలలితంబుగవైతునిగళమునిండ పండరీపురవిఠలేశపాండురంగ॥ 101

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

సంపూర్ణము